నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

మంగళవారం 6 ఫిబ్రవరి 2024

## 16న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె

ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి మంజుల



వివరాలు 5లో

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను... సస్పెండ్ చేయాలి

బస్వాపూర్ చౌరస్తా మోడల్ స్కూల్ కాలేజీ

## విద్యార్థుల ధర్నా



వివరాలు 8లో

## ప్రత్యేక అధికారులు గ్రామాల అభివృద్ధికి పనిచేయాలి

- గ్రామ ప్రజలకు స్వచ్ఛ వాతావరణం కల్పించాలి
- సజావుగా గ్రామ పంచాయతీల పాలన నిర్వహించాలి.



వివరాలు 2లో

# ఇష్టపడి చదవండి... లక్ష్యాన్ని సాధించండి..!






- విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకం
- ఫోన్లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండండి
- 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్ష సామాగ్రి పంపిణీ
- ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ క్లాసెస్

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పదవతరగతి విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.సోమవారం జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి సౌజన్యంతో జిన్నారం, గుమ్మడిదల మండలాలతోపాటు బొల్లారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మానసిక వ్యక్తిత్వ నిపుణులచే డాక్టర్ సతీష్ చే మోటివేషనల్ తరగతులు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే సొంత నిధులచే కొనుగోలు చేసిన స్టడీ మెటీరియల్, పరీక్షా ప్యాడ్, పెన్నులను విద్యార్థులకు పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు.

వివరాలు 2లో

## ఈవీఎంల ఎఫ్ఎల్‌సి ప్రక్రియను... పర్యవేక్షించిన కలెక్టర్ రాజర్షి షా



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజర్షి షా సోమవారం పరిశీలించారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రాథమికంగా పరిశీలన (ఎఫ్.ఎల్.సి) జరిపేందుకు ఈ.సీ.ఐ.ఎల్ కు చెందిన 7 మంది సాంకేతిక నిపుణుల బృందం జిల్లాకు చేరుకుంది.ఈ బృందం దాదాపు పది రోజుల పాటు ఇక్కడే ఉండి ఈ.వీ.ఎం ల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ ను తెరిపించారు.స్థానికంగా గల 1197 బ్యాలెట్ యూనిట్లు, 947 కంట్రోల్ యూనిట్లు, 911 వీ.వీ.ప్యాట్ లను నిపుణుల బృందం పరిశీలిస్తుందని ఎన్నికల విభాగం అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ ప్రక్రియ కొనసాగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలన్నారు.ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టరు రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## వాడివేడిగా పురపాలక సంఘం సాధారణ సమావేశం



- నిధులు కేటాయింపులో మొండి చేయి చూపారని కౌన్సిలర్లు ఆందోళన
- సమావేశం నుండి వాకౌట్ చేసిన కౌన్సిలర్లు
- వార్డుల్లో నిధుల కేటాయింపులపై వి.చంద్రారెడ్డి ఆగ్రహం
- 32 ప్రతిపాదనలతో రూ 6.3 కోట్ల బడ్జెట్ ఆమోదం పై రగడ



వివరాలు 4లో

# ఇష్టపడి చదవండి...
# లక్ష్యాన్ని సాధించండి..!




మొదటిపేజీ తరువాయి...
ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 1000కి పైగా గురుకుల పాఠశాల ఏర్పాటుచేసి పేదవాడికి కార్పొరేట్ విద్యను అందించడం జరిగిందని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలను ఆధునిక వసతులతో ఆధునికరించడంతోపాటు మన ఊరు మనబడి ద్వారా మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు.పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని పదవ తరగతి విద్యార్థులందరికీ సొంత ఖర్చుతో అత్యంత విలువైన సమాచారంతో కూడిన స్టడీ మెటీరియల్, పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థులందరూ మొబైల్స్ ను దూరంగా ఉంచాలని, తల్లితండ్రులు సైతం ఎటువంటి పనులు చెప్పకుండా, పూర్తి సహకారం అందించాలని కోరారు. పదవ తరగతి ఫలితాల పైనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్న విషయాన్ని గమనించాలని కోరారు. అనంతరం వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ పూర్ణ కృష్ణ, సోను, ప్రసన్న కుమార్, ఎంఈఓ రాథోడ్‌లు ఒత్తిడికి గురికాకుండా ఇష్టపడి చదవాలని సూచించడంతోపాటు ఒత్తిడిని అధిగమించే మెలకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల జెడ్పిటిసి కుమార్ గౌడ్, ఎంఈఓ జెమినీ కుమారి, సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గావ్ చలో అభియాన్
## కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి
### : మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : గావ్ చలో అభియాన్ ( పల్లెకు పోదాం అభియాన్) కార్యక్రమాన్ని గ్రామాలలో జయప్రదం చేయాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు .. సోమవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయా గ్రామాల బూత్ కమిటీ అధ్యక్షులు.. గ్రామాలకు సంబంధించిన సభ్యుల తో గావ్ చలో అభియాన్ వర్క్ షాప్ చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెకు పోదాం అభియాన్ కార్యక్రమం ద్వారా అన్ని గ్రామాలలో బిజెపి కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.. గ్రామాలలో నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమవ్వాలి అన్నారు.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ.. బుగుడాల కృష్ణ సుధాకర్ విజయకూమర్ సుబాష్ అయా గ్రామాల బూత్ స్థాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణికి 75 ఫిర్యాదులు





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 75 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.వచ్చిన 75 ఫిర్యాదులలో 25 రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, 50 ఇతర శాఖలకు సంబంధించినవని తెలిపారుఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించేలా చొరవ చూపాలన్నారు. జాప్యం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నగేష్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారులు
## గ్రామాల అభివృద్ధికి పనిచేయాలి

- గ్రామ ప్రజలకు స్వచ్ఛ వాతావరణం కల్పించాలి
- సజావుగా గ్రామ పంచాయతీల పాలన నిర్వహించాలి.





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు గ్రామాల అభివృద్ధికి పనిచేయాలని.అందుకు పూర్తి అవగాహనతో వారివిధులను,బాధ్యతలను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జహీరాబాద్, నారాయణఖేడ్ డివిజన్లకు సంబంధించిన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లా డారు.గ్రామపంచాయతీ పాలనను సక్రమంగా నిర్వహించే గురుతర బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉందని తెలిపారు. గ్రామ పంచాయతీలో నిర్వహించాల్సిన రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, గ్రామ ప్రజలందరిని పరిచయం చేసుకోవాలని.గ్రామసభ నిర్వహించాలని తెలిపారు.ఈ నెల 7 నుండి చేపట్టనున్న ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలన్నారు. ఇట్టి శానిటేషన్ డ్రైవ్ షెడ్యూల్ ను గ్రామ ప్రజలందరికీ తెలియజేసి , అందరిని భాగస్వాములను చేయాలని కోరారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ తో గ్రామంపై పూర్తి అవగాహన కలుగుతుందన్నారు.ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ , సేగ్రిగేషన్ సరిగ్గా జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛ వాతావరణం కల్పించాలని సూచించారు.తాగునీటికి ఇబ్బంది రాకుండా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ముందు నుండే సరైన విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. తాగునీటి సరఫరాలోఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామంలో గల ప్రభుత్వ భూములను పరిరక్షించాలని, ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా అనుమతులు లేని ఎలాంటి నిర్మాణాలు జరగరాదని తెలిపారు. ఆయా విషయాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు.గ్రామంలో ఏఏ పనులు మంజూరయ్యాయి ఆయా పనుల పురోగతిని పరిశీలించి, త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. గ్రామంలోని పాఠశాలల్లో రన్నింగ్ వాటర్ తో మరుగుదొడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామ పంచాయతీలో లైబ్రరీ ఏర్పాటు చేయడానికి చొరవ చూపాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ నిషేధంపై దృష్టి సారించాలని కోరారు. పంచాయితీ కార్యదర్శుల సమన్వయంతో ప్రత్యేక అధికారులు గ్రామాభివృద్ధికి పనిచేయాలని సూచించారు.ఆయా విషయాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిపిఓ సురేష్ మోహన్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం సంగారెడ్డి, అందోల్ డివిజన్ గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులకు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ షెడ్యూల్ మేరకు నిర్వహించాల్సిన కార్యక్రమాలు, తదితర అంశాలపై కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ వివరించారు. ఈనెల 7 నుండి నిర్వహించనున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.వీడియో కాన్ఫరెన్స్ లో అధనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిపిఓ, జడ్పీ సీఈవో, సంగారెడ్డి ఆందోల్ డివిజన్ల గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం పురపాలక సంఘంలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్
## నేడు కాంగ్రెస్ పార్టీలో చేరనున్న
## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:సంగారెడ్డి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి బీ ఆర్ ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి మంగళవారం తన వర్గానికి చెందిన అయిదుగురు కౌన్సిలర్లతోపాటు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మైనంపల్లి హన్మంతు రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.

# ప్రజలు విపత్తుల నిర్వహణ పై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా.**





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; విపత్తుల నిర్వహణ పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని విడియో కాన్ఫరెన్స్ హల్ లో సోమవారం జాతీయ విపత్తుల నిర్వహణ రెస్పాన్స్ ఫోర్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ విపత్కర సంఘటనలు జరిగినపుడు ప్రజలు ఎ విధంగా వ్యవహరించాలలో ప్రజలకు అవగాహన ఉండాలన్నారు. ప్రకృతి విపత్తులు,వరదలు,అగ్ని ప్రమాదాలు,వరదలు,సునామీ,సైక్లోన్ ,భవన లు కూలిపోయిన సమయం లో ,ఆపద లో ఉన్న సమయాల్లో ఎలా రక్షించుకోవాలో ఎన్ డి ఆర్ ఎఫ్ టీమ్ లు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.విపత్కర పరిస్థితుల్లో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా బేసిక్ టెక్నిక్స్ ను ప్రజలకు ,విద్యార్థులకు,ఉపాధ్యాయులకు ,ఉద్యోగులకు మెళకువలను మెదక్ జిల్లా లో ఈ నెల 6 నుంచి 21 వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రమేష్, మెదక్ ఆర్డిఓ అంబదాస్ రాజేశ్వర్ స్ ,డి ఎ ఓ గోవిందు, అదనపు ఎస్పీ మహేందర్, జి ఎం డి ఐ సి కృష్ణ మూర్తి ఏ డి ఎఫ్ నర్సింగరావు, ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్ రావు, నవీన్, సికిందర్,తహశీల్దార్ శ్రీనివాస్,సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

ఎన్ డి ఎఫ్ --- అవగాహన కార్యక్రమాల షెడ్యూల్ 6-2-2024.పాపన్నపెట్ మండల కేంద్రంలో.7-2-2024. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్. 8-2-2024. టి టి డబ్ల్యూ ఆర్ జె సి నర్సాపూర్. 9-2-2024. ఎన్ వై కే ఎస్ మెదక్. 10-2-2024. డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్. 12-2-2024. కలెక్టర్ కార్యాలయం మెదక్. 13-2-2024. మెదక్ టౌన్. 14-2-2024 , శివంపెట్ మండల కేంద్రంలో. 15-2-2024.డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీస్.16-2-2024. టేక్మల్ మండల కేంద్రంలో.17-2-2024. పోలీస్ గ్రౌండ్ మెదక్. 19-2-2024 తూప్రాన్ మండల కేంద్రంలో. 20-2-2024 .పోతంసెట్టిపల్లి గ్రామనీ లో 21-2- 2024 , కలెక్టర్ కార్యాలయం మెదక్ నందు అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తారని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధికి

## అధికారులు సమన్వయంతో పని చేయాలి.

**: జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం ముగిసినందున ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 469 గ్రామ పంచాయతీలకు, 21మండలాలకు మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని, ఈనెల రెండవ తేదీన వీరు బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. ఈ నెల 7 నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అధికారులు నూతన పంచాయతీరాజ్ చట్టాల పై ప్రత్యేక , పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజా ప్రతినిధులు లేని లోటు కనపడకుండా పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో నిత్యం జరిగే పారిశుధ్య నిర్వహణను పర్యవేక్షించాలని, మురుగు కాలువలను శుభ్రం చేయించాలని, ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త లను వేరువేరుగా సేకరించాలని, హరితహారం క్రింద నాటిన మొక్కలను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.నర్సరీల నిర్వహణపై దృష్టి సారించాలని, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డుల నిర్వహణ, విద్యుత్ దీపాల ఏర్పాటు పై పర్యవేక్షించాలని తెలిపారు.ప్రతి రెండు నెలలకు జరిగే గ్రామ సభలకు ప్రత్యేక అధికారులు అధ్యక్షత వహించి ఆదాయ వ్యయాలపై సమీక్షించాలని, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపొందించి గ్రామ సర్పంచ్ పోర్టల్ లో నమోదు చేయాలని, 100 శాతం ఇంటి పన్నులు వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రాలు, మేజర్ గ్రామపంచాయతీలలో అక్రమ వెంచర్ల ఏర్పాటుపై దృష్టి సారించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ , ఆర్డబ్ల్యూఎస్ ఈఈ కమలాకర్ ,ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాలీ ఆటో మినీ గుడ్స్ యూనియన్ అద్వర్యలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ.

- ఈనెల 16 జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని..
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టాపురం లక్ష్మణ్ పిలుపు..



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మున్సి పాలిటిలో సోమవారం ట్రాలీ ఆటో గుడ్స్ యూనియన్ అద్వర్యంలో ఏ ఐ టి యు సి జెండా అవిష్కరించారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నేల పదహారు న దేశవ్యాప్త కార్మికుల సమ్మె ను విజయవంతం చేయాలని కోరారు కార్మికులు ఎన్నో పొరటలు చేసి సాదించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కొడు లుగా తీసుకువచ్చి కార్మికులకు చాలా అన్యాయనీ జరువుతుందని అన్నారు కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనానీ 26000.రూపాయాలు ఇయ్యలని అన్నారు సమ్మెను జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో సమ్మెను విజయవంతం చేయాలని కోరారు రాబోయే కాలంలో కార్మికుల సమస్యలపై ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి కౌన్సిల్ మెంబర్ దీకొండ శ్రీనివాస్ బత్తిని అంజా గౌడ్ సిద్దయ్య ట్రాలీ అండ్ ఆటో యూనియన్ సభ్యులు వీరేశం ఓం ప్రకాష్ శ్రావణ్ రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమైతున్న క్రీడా ప్రాంగణం

## చోద్యం చూస్తున్న అధికారులు



జగదేవపూర్,మేజర్ న్యూస్ : ఓ గ్రామంలో కొంతమంది నాయకుల అండదండతో ఏకంగా క్రీడా ప్రాంగణ భూకబ్జా తతంగానికి తెర లేపారు. కులాల పేరుతో ఏకంగా భూమినే పంచేసుకుంటున్నారు కులానికి ఓ భవనం అంటూ వాటాలు వేసుకుంటు కోట్లాది రూపాయల విలువైన భూమిని నేడు పంచుకుంటూ ఏకంగా కుల సంఘల భవన నిర్మాణానికి ముగ్గులు వేసుకుంటున్నారు .దీనికి తోడు కొందరు నాయకులు మద్దతు, వత్తాసు పలకడంతో తమ అక్రమ కబ్జా .. తంగానికి ఇక ఎదురు లేదు అనే కోణంలో పెట్రేగిపోతున్నారు కబ్జాదారులు.. పూర్తి వివరాళ్లోకి వెళ్తే జగదేవపూర్ మండలంలోని వట్టిపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 245 లోగల భూమి ఉండగా దీనిని గతంలో మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్రంలోని యువకులకు ప్రతి యువత క్రీడల్లో ముందుండాలనే ఉద్దేశంతో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది అన్ని గ్రామాల్లోని మాదిరిగానే వట్టిపల్లి గ్రామంలో కూడా క్రీడా ప్రాంగణనీ మంజూరు కాగా కేవలం బోర్డ్ ఏర్పాటు చేసి వసతులు కల్పించకపోవడంతో వాడకంలో లేదు అదే అదనుగా చూసి ఆ గ్రామంలో ఉన్న కొందరు బడా నాయకులు ఇదే అదనుగా తీసుకొని కోట్లాది రూపాయల విలువచేసే క్రీడా ప్రాంగణ భూమిని కబ్జా చేసేందుకు నేడు శ్రీకారం చుట్టారు దీనికి తోడు కొంతమంది నాయకులు వత్తాసు పలకడంతో ఈ అక్రమ తతంగానికి ఇదేచ్ఛగా కొనసాగిస్తున్నారు.దీని పై అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తారా లేక క్రీడా ప్రాంగణ భూమి ని క్రీడా ప్రాంగణానికే అప్పగిస్తారే లేదో వేచిచూద్దాం




# ప్రజావాణి కార్యక్రమానికి 98 అర్జీలు

**: జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 98 మంది నుండి అర్జీ లను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 98 ఫిర్యాదులను స్వీకరించ గా శేకమ్మ చిన్న ఘనపూర్ ,స్వరూప దొంతి,మల్లయ్య మెదక్,లాల్ సింగ్ టేక్మాల్ నుంచి ధరణి ,భు సమస్యల పరిష్కారం కోసం 52 మంది , కిషన్ ,భగ్యమ్మ కౌడిపల్లీ ,నగేష్ జీడిపల్లీ నుంచి పెన్షన్ కోసం 13 మంది , జగన్ నర్సాపూర్ ,సుజాత మిర్జపల్లీ , తిర్మల్ రామాయంపేట నుంచి ఉద్యోగ , ఉపాధి కోసం 08 మంది ,ఇతర సమస్యల గురించి 25 మంది నుంచి అర్జిలు స్వీకరించమని, మొత్తం కలిసి 98 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. స్వీకరించిన పిర్యాదులు త్వరగా పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, డిఆర్ఓ పద్మశ్రీ ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వాడివేడిగా బొల్లారం పురపాలక సంఘం సాధారణ సమావేశం

- నిధులు కేటాయింపులో మొండి చేయి చూపారని కౌన్సిలర్లు ఆందోళన
- సమావేశం నుండి వాకౌట్ చేసిన కౌన్సిలర్లు
- వార్డుల్లో నిధుల కేటాయింపులపై వి.చంద్రారెడ్డి ఆగ్రహం
- **32 ప్రతిపాదనలతో రూ 6.3 కోట్ల బడ్జెట్ ఆమోదం పై రగడ**






జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం సాధారణ సమావేశం వాడివేడిగా జరిగింది.సోమవారం మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ తాత్కాలిక కార్యాలయంలో సాధారణ సమావేశం జరిగింది. 2024 సంవత్సర సాధారణ నిధులను 32 ప్రతిపాదనలతో ఆరు కోట్ల ముప్పై లక్షల రూపాయలతో అమోదం తెలిపింది.సభ ప్రారంభం కాగానే బిఆర్ఎస్ పార్టీ వి.చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కౌన్సిలర్లు తమ వార్డులలో నిధులు కేటాయింపులో వివక్ష చూపుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.కౌన్సిల్ సమావేశం లో బీఆర్ఎస్ కి చెందిన 16 వ వార్డు కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి,4 వ వార్డు కౌన్సిలర్ వి.నిహారిక వరప్రసాద్ రెడ్డి, జయమ్మ,2 వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య,1 వ వార్డు కౌన్సిలర్ చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ15 వ వార్డు కౌన్సిలర్ పుల్లగూర్ల సంతోష లక్ష్మారెడ్డి, తమ వార్డులలో నిధులు కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.బి ఆర్ ఎస్ పార్టీలో తగిన గుర్తింపు తో పాటు నిధుల కేటాయింపులో వివక్ష చూపుతుండడంపై వి.చంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వారు సమావేశ నుంచి బయటకు వచ్చి చైర్మెన్, కమిషనర్ లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ పురపాలక సంఘం చైర్మెన్,కమిషనర్ తమ వార్డులలో నిధులు కేటాయించలేదని తమను గెలిపించిన ప్రజలకు ఏమని సమాధానం చెప్పాలని వారు ఆవేదన వ్యక్తంచేశారు పురపాలక సంఘం పరిధిలో మంచినీటి సమస్య, రోడ్ల సమస్య, డ్రైనేజీ సమస్య లు ఉన్నాయని వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి నిధులు ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం వారు పురపాలక సంఘం కార్యాలయం సమావేశం నుండి వాకౌట్ చేశారు. ఈ సాధారణ సమావేశం లో వైస్ చైర్మన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి, పురపాలక సంఘం కమిషనర్ సంగారెడ్డి, కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,ఆర్ ఓ శ్రీధర్, పురపాలక సంఘం మేనేజర్ నిర్మల రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్యార్థులకు బ్యాగుల పంపిణీ.

**–డి.అంజయ్య,మండల విద్యాధికారి**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిజాంపూర్ పాఠశాలలో మైథా ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ వారు విద్యార్థులకు బ్యాగులు, కావలసి వ్రాత సామాగ్రి పంపిణీ చేశారని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. వెంకటాపూర్ పాఠశాలలో 8వ తరగతి,9వ తరగతి 52 విద్యార్థులకు, నిజాంపూర్ పాఠశాలలో 84 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. సమాజం నుండి వస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత స్థానంలోకి విద్యార్థులు చేరుకొని తిరిగి సమాజానికి సేవలు అందించాలని మండల విద్యాధికారి డి అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రుద్రప్ప, సురేష్, మైథా కమ్యూనిటీ అధికారి శ్రీశైలం, సిఆర్పీలు రాజేశ్వర్, నాగేష్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి

**– టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సుంచు నరేందర్**



గజ్వేల్, మేజర్ న్యూస్; ఖమ్మంలో ఈనెల 11, 12 తేదీల్లో జరిగే టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుంచు నరేందర్ పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను బాలికల ఉన్నత పాఠశాల ప్రజ్ఞాపూర్ లో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభలలో మహిళల స్థితిగతులు – కర్తవ్యాలు అనే అంశంపై చందనా చక్రవర్తి అనే రచయిత్రి ప్రసంగిస్తారని, మహిళా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అంతరాలు లేని విద్యా విధానం, విద్యలో ఏకరూపత సాధించే దిశగా రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని, ఇందులో ప్రొఫెసర్లు, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు, విద్యావంతులు పాల్గొననున్నారని, ఉపాధ్యాయులు విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విద్యాసాగర్, గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల నాగరాజు, జిల్లా కౌన్సిలర్ మోహన్ రావు, మహిళా ఉపాధ్యాయులు ప్రదీప రాణి, మయూరి, అరుంధతి, ప్రేమలత, ఫౌజియా, వెంకట లక్ష్మి, ఉపాధ్యాయులు, మల్లేశం, అర్జున్, నర్సింగ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ పుష్ప నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : కార్పొరేటర్ పుష్పనగేష్ మరియు జలమండలి అధికారులు మేనేజర్ జనార్దన్,ఇంజనీరింగ్ విభాగ ఏఈ ప్రభు తో కలిసి రామచంద్రపురం శ్రీనివాస్ నగర్ కాలనీ 13వ బ్లా లో జరుగుతున్న ఉండే గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆకస్మిక పర్యటన చేసి.జరుగుతున్న పనుల గురించి పరిశీలించి,నాణ్యత లేకుండా పనులు చేస్తే ఊరుకునేది లేదు అని కాంట్రాక్టర్ కు హెచ్చరించిన కార్పొరేటర్.అలాగే డ్రైనేజీ అనంతరం త్వరలోనే సీసీ రోడ్ కూడా వేయిస్తా అని హామీ ఇచ్చిన కార్పొరేటర్. వారితో నాగులు గౌడ్, శ్రీను, అశ్విని, బిందు,సీఎం మల్లేష్, మహిపాల్, అలీ బాబా, మహేష్, నర్సింహా,చంద్రకళ తదితరులు.

### రాష్ట్రస్థాయి అబాకస్ వేదిక్ మ్యాస్ పోటీలకు...

# ఎంపికైన పేట సంస్కార్ విద్యాలయ విద్యార్థులు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : సంగారెడ్డిలో విశ్వం ఎడ్యుకేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జోనల్ లెవెల్ మెదక్ ఉమ్మడి జిల్లా ( సంగారెడ్డి సిద్దిపేట్ మెదక్ జిల్లాల) అబాకస్ .. వేదిక్ మ్యాస్. పోటీలలో పెద్ద శంకరంపేటకు చెందిన సంస్కార్ విద్యాలయ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల కరస్పాండెంట్ సీతారామారావు సోమవారం తెలిపారు... పెద్ద శంకరంపేటసంస్కార్ విద్యాలయం నుండి 14 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొనగా అబాకస్ విభాగంలో నాలుగవ తరగతి చదువుతున్న అంబటి కౌశిక్ మొదటి స్థానంలో నిలవగా.. వేదిక్ మ్యాస్ లో ఏడవ తరగతి చదువుతున్న భానుప్రియ మొదటి స్థానంలో నిలవగా.. ఏడో తరగతి చదువుతున్న రాగం సుదీక్ష ద్వితీయ స్థానంలో నిలిచారు.. జిల్లా జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యావేత్తలు తదితరులు అభినందించారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వసంత లక్ష్మి.. అబాకస్ ఇంచార్జ్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో ర్యాలీ



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : నో టు డ్రగ్ పేరుతో సద్భావన ఫోరం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ అతిథి గృహం వద్ద డీఎస్పీ రమేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ, రిటైర్డ్ ప్రిన్సిపల్ అనంతయ్య, జమాతే ఇస్లామి హింద్ నాయకులు అన్వర్, సద్భావన ఫోరం కార్యదర్శి ముజావుద్దీన్ పాల్గొన్నారు.

# ఈ నెల16న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

## ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి మంజుల



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: ఈ నెల16న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ లో ఆశా వర్కర్స్ అందరు పాల్గొంటారని దుబ్బాక మండలంలోని రామక్కపేట, తిమ్మాపూర్ పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ల కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగంది అనతరంసి ఐ టి యు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి మంజుల మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, కార్మిక సంఘాలు, వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు సంయుక్త కిసాన్ మోర్చా (రైతు-వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక) 2024 ఫిబ్రవరి 16న అఖిల భారత స్థాయిలో కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంద్ పాటించాలని నిర్ణయించాయన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆశా వర్కర్స్ ఎన్ హెచ్ ఎం స్కీమ్ కు బడ్జెట్ పెంచాలని, ఆశాలకు కనీస వేతనం రూ. 26,000/- లు ఇవ్వాలని కోరుతూ ఈ జాతీయ సమ్మెతో పాటు గ్రామీణ బంద్ లో భాగస్వాములమౌతున్నామని తెలిపారు. ఎన్ హెచ్ ఎమ్ కు బడ్జెట్ పెంచి, బలోపేతం చేయాలని. 45వ ఐ ఎల్ సి సిఫారసుల ప్రకారం ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26,000/-లు చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రతినెలా రిటైర్మెంట్ పెన్షన్ రూ. 10,000/-లు చెల్లించాలని,ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించి,నాలుగు లేబర్ కోడులను - విద్యుత్ సవరణ బిల్లు-2022ను రద్దు చేయాలని కోరారు.రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని,ప్రభుత్వరంగ సంస్థల వాటాలు అమ్మడం, ప్రైవేట్ పరం చేయడం ఆపాలని,అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని,ఉపాధి హామీ పథకాన్ని విస్తరింపజేయాలని పని రోజులు 200లకు, కనీస వేతనం రోజుకు రూ. 600/- లకు పెంచాలని జాతీయ పట్టణ ఉపాధి హామీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు.ధరల పెరుగుదలను అరికట్టి. ఆహార మరియు నిత్యావసర వసువులపై జిఎస్ టిని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్స్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎమ్ డిసాధీక్,ఆశా వర్కర్స్ శ్యామల, భారతీ, అనిత, లత, భాగ్యలక్ష్మీ, శారద, సంతోష, చెంద్రకళ, బాబాయ్, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ కిసాన్ సంఘ్ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్యాల వెంకట్ రెడ్డి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్/మిర్ దొడ్డి మండల కేంద్రములో సోమవారం జరిగిన భారతీయ కిసాన్ సంఘ్ మిడిదొడ్డి లో మండల స్థాయి రైతుల సమావేశం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్యాల వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు బోరంపేట మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు కూరెల్లి జస్వంత్ రెడ్డి, జిల్లా రెవెన్యూ ప్రముఖ మహేందర్ రెడ్డి, జిల్లా మహిళా ప్రముఖ గూడెపు నిర్మల, గాడి పల్లి అరుణ రెడ్డి చామంతుల కనకవ్వ, సేంద్రియ వ్యవసాయ జిల్లా ప్రముఖ్ సత్తు రాజిరెడ్డి పాల్గొన్నారు. ,ఈ కార్యక్రమము జ్యోతి ప్రజ్వలన కావించి బలరాముడికి పూలమాల అర్పించి ప్రారంభించారు.ఈ సందర్భంగా భూమా గౌడ్, ఎంపీటీసీలు మొదలగువారు భారతీయ కిసాన్ సంఘము సభ్యత్వం తీసుకున్నారు. ఈ సమావేశంలో పెద్దలు మాట్లాడుతూ రైతులను సంఘటితం చేయడం తద్వారా రైతు సమస్యలను పరిష్కరించుకోవడం రైతులు కూడా మిగతా రంగాల్లో పనిచేస్తున్న వారి మాదిరిగా తలెత్తుకొని ఆర్థిక స్వాబలం పొందే విధంగా జీవించాలంటే రైతుల ఐకమత్యము, సంఘటన అవసరమని, రైతు పండించిన పంటలకు లాభసాటి ధర కావాలని , దేశాభివృద్ధిలో రైతుల యొక్క పాత్ర ప్రధానమైనదని రైతు అభివృద్ధి చెందుతే దేశాభివృద్ధి జరుగుతుందని, భారతీయ కిసాన్ సంఘ్ పార్టీలకతీతంగా రైతులందరినీ సంఘటితపరిచి బలమైన శక్తిగా నిర్మాణం చేసి తద్వారా సమస్యల పరిష్కారానికి పనిచేస్తుందని, ప్రతి రైతును నాయకులు చేసి మన సమస్యలను మనమే పరిష్కరించుకునే విధంగా ముందుకు వెళ్తున్నదని తెలియజేశారు. ప్రభుత్వాలు వ్యవసాయానికి పెద్ద పీట వేసే విధంగా మన శక్తిని పెంచుకోవాలని,అదేవిధంగా దేశం యొక్క సనాతన సంప్రదాయాన్ని ఒక కుటుంబ వాతావరణంలో జీవనం సాగించే విధంగా బలమైన సమాజాన్ని తయారు చేయడం కోసం సభ్యత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సిద్దిపేట జిల్లాలో 50వేల సభ్యులను చేర్పించి జిల్లాలో ఉన్న అన్ని సమస్యలను పార్టీలకు అతీతంగా పరిష్కరించుకోవాలని తెలియజేశారు. కిసాన్ సంగు సభ్యత్వ నమోదు కార్యక్రమము ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఫిబ్రవరి 20 తేది వరకు ఉంటుందని తెలియజేశారు రైతులందరూ అధిక ఉత్సాహముతో కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వము స్వీకరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతము చేస్తున్నారని తకిన రైతులకు కూడా సభ్యత్వ నమోదు చేసుకొని రైతులంతా ఏకం కావాలని కోరుతూ ఈ కార్యక్రమం వందన సమర్పణ తో పూర్తయినది. భారత్ మాతాకీ జై. రైతులు ఉప్పర బాల్ రెడ్డి తోట శివారెడ్డి గాజులపల్లి నరసయ్య సాకలి లింగం మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రారంభమైన శంభు దేవుని జాతర ఉత్సవాలు

## ఘనంగా శటకోత్సవం నిర్వహించిన భక్తులు



కొండపాక మేజర్ న్యూస్ : హిమాన్విత సిద్ధ క్షేత్రం స్వయంభూ శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవ జాతర సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఉదయము గణపతి పూజ, స్వస్తివాచనముతో అంకురార్పణ కార్యక్రమం చేపట్టారు. అనంతరము ఆరోగ్య ప్రదాత శంభు దేవునికి పంచామృత ఫలరస అభిషేకాలు నిర్వహించారు. దక్షిణాముఖియై కొలువైయున్న పార్వతీ మాతకు ప్రత్యేక అభిషేకాలు అలంకారాలు నిర్వహించారు. కోట శ్రీనివాసశర్మ, తమ్మలి శంకరయ్య,



వ్యాస్ నారాయణ సంయుక్త ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం శకటోత్సవము బండ్ల జాతర అట్టహాసంగా ప్రారంభమైంది. సంప్రదాయ బద్ధంగా గ్రామంలోని నర్ర గోపాల్ రెడ్డి కుటుంబానికి చెందిన బండి తొలుత బయలుదేరగా.. పోల్ రెడ్డి బుచ్చిరెడ్డి వంశస్తులకు చెందిన ఏడ్ల బండి అనుసరించింది. ఐదు పర్యాయాలు ఆలయ ప్రదక్షిణం చేసిన పిమ్మట గ్రామంలోని ట్రాక్టర్లు ,కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, లారి తదితర వాహనదారులు పూజా కార్యక్రమాలు నిర్వహించి శంభు దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. వందలాది మంది శంభు లింగేశ్వర స్వామి ని దర్శించుకుని పునీతులయ్యారు. రెండవ రోజు మంగళవారం ఉదయం లక్ష్మి గణపతి హోమము, నవగ్రహ రుద్ర మన్య పాశుపత హోమము నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. రాత్రివేళ దిష్టి కుటుంబాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు మంచాల శ్రీనివాస్, పెద్దంకుల శ్రీనివాస్, మంచాల కృష్ణమూర్తి, వడ్లకొండ శ్రీనివాస్, నర్ర రాఘవరెడ్డి, దేశాయిరెడ్డి, పెద్ది నరసయ్య, అమిరిశెట్టి వెంకటేశం, గోనె శ్రీనివాస్, రాజయ్య, స్థానికులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిద్దిపేట త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ ఆదేశానుసారం పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా హెచ్ కె ఆర్ టోల్ ప్లాజా సిబ్బంది తగిన చర్యలు చేపట్టారు.

# ఇండో నేపాల్ కరాటే పోటీల్లో సత్తా చాటిన దుబ్బాక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు

## : మాస్టర్ బురాని శ్రీకాంత్.



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: ఇండో నేపాల్ కరాటే పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థులు సత్తా చాటారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు అండ్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. గుజుర్యు కరాటే అకాడమీ తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం 4 కరీంనగర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఇండో నేపాల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ కరాటే పోటీలకు సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొన్నట్టు తెలిపారు. ఈ కరాటే పోటీల్లో సిద్దిపేట జిల్లాకి చెందిన 20 మంది విద్యార్థులు 3 గోల్డ్ మెడల్స్,11 సిల్వర్ మెడల్స్, 6 బ్రౌంజ్ మెడల్స్ సాధించారు అని మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు.గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్,బ్రౌంజ్ మెడల్స్ సాధించిన విద్యార్థినీ విద్యార్థులను అలానే మాస్టర్ బురాని శ్రీకాంత్ ని ఛాంపియన్షిప్ కప్పుతో మాస్టర్ కప్పుతో గుజుర్యు కరాటే డు అకాడమీ తెలంగాణ వారు అభినందించారు.సిద్దిపేట పట్టణంలోని వికాస్ హై స్కూల్ మిథిలేస్ రెడ్డి బ్రౌంజ్ మెడల్. దుబ్బాక మునిసిపల్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినీలు అక్షయ,లౌకిక గోల్డ్ మెడల్స్.రేవతి,లయ,సాక్షి , వైష్ణవి, కావ్య సిల్వర్ మెడల్స్. చంద్రిక ,జోష్ణ, శ్రీ లాస్య, కృష్ణవేణి, అశ్విత, శ్రీజ, నిహారిక, కావ్య శ్రీ, శ్వేత సాయి చందన బ్రౌంజ్ మెడల్స్ గాయత్రి వివేకానంద స్కూల్ ఏశ్వంత్ గోల్డ్ మెడల్, హిమన్ష్ సిల్వర్ మెడల్, సాధించారు అని మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు పథకాలు సాధించిన విద్యార్థులను డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, జి ఈ సి ఓ ముక్తేశ్వరి మాస్టర్ బురాని శ్రీకాంత్, గడ్డం సాయికుమార్, రవి, సత్య శంకర్, సంతోష్, పూర్ణచంద్, శ్రీరామ్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఎస్ ఓ స్వాతి పిటి నిషా అలానే పాఠశాల సిబ్బంది అభినందించారు.

# నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోకండి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జాతీయ రహదారి భద్రతా మాహోత్సవాల సందర్భంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ వారి అద్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర సంఘం హైదరాబాద్ వారి సహకారంతో నారాయణగూడ లోని కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటి నందు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగ పి. విశ్వ ప్రసాద్, ఐపీఎస్, అదనవు కమిషనర్ ఆఫ్ పోలీస్ ( ట్రాఫిక్), హైదరాబాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... రోడ్ మీద ఎప్పుడు కూడా ఎదురు వచ్చే వాహనాన్ని పేస్ చేసుకొని నడవాలి, చాలా మందికి తెలియక తప్పులు చేస్తున్నారని అన్నారు. ప్రతి సిటిజెన్ తప్పకుండ ట్రాఫిక్ రూల్స్ రెగ్యులేషన్స్ చదవాలి అన్నారు. మొదట మనల్ని మనం కాపాడుకోవాలి, లేనిచో ఏమి సాధించలేము అన్నారు. యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఓవర్ స్పీడ్, డేంజరస్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ, సిగ్నల్ జంప్ చేస్తు నిర్లక్ష్యగ వాహనాలు నడువుతూ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు అని అన్నారు. దీనితో వారి అమూల్యమైన ప్రాణములు పోగొట్టుకోని, వారి కుటుంబాలలో విషాద ఛాయలు నెల కొంటున్నాయి అని చెప్పారు. వాహనాలు అతి వేగంతో నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. రహదారులపై క్రమశిక్షణగా వ్యవహారించాలి మరియు మీ రక్షణ కు, ఇతరుల రక్షణకై వాహనాలను జాగ్రత్తగా నడపాలి అన్నారు. ముఖ్యంగా యువత దేశాభివృఎద్దికి ఆదర్శప్రాయంగా నిలవాలి అని చెప్పడం జరిగింది. కళాశాలలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేయరాదని, చట్ట రీత్యా నేరమని తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థులు ఈ వయసు నుంచే పట్టుదల, కృఎషి, ఆత్మ విశ్వాసం అలవర్చుకొని వారి తల్లితండ్రులకు మరియు దేశానికి మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. వారికి కలిగిన సందేహాలను కూడా వివరిం చారు. ఈ సందర్భంగా సుమారు 2000 మంది విద్యార్థులతో కేశవ్ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ నుండి నారాయణగూడ లోని శాంతి థియేటర్ వరకు ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ ట్రాఫిక్ 2,డిసిపి ఎన్ అశోక్ కుమార్ , అడిషనల్ డిసిపి ట్రాఫిక్ శ్రీ మహమ్మద్ షాకీర్ హుస్సేన్ ఈస్ట్ జోన్ ఎసిబి ఎస్ సంపత్ కుమార్ ఏసీబీ టిటిఐ బేగంపేట్ జి శంకర్రాజు నారాయణగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ హెడ్ కానిస్టేబుల్ కృఎష్ణ, కళాశాల డైరెక్టర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ వి శాంతి, సెక్రటరీ సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ ఎల్ ప్రభాకర్ రెడ్డి, ఎల్ టి, ఎం మౌనిక, ఎల్ టి రాజ్ పురోహిత్ ఊర్మిళ, ఎన్సిసి ఎన్ వై కె ఎస్ స్టేట్ డైరెక్టర్ ఏ ఆర్ విజయ, జిల్లా యువజన అధికారి కుష్బూ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలను విస్తృత పరుస్తా

## యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; సమాజంలోని పేదలు ఆదుకునేందుకు తమ వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలను మరింత విస్తృఎత పరిచి ఆదుకునేందుకు కృఎషి చేస్తానని యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. శివ మాలధారణ స్వాములకు సన్నిధానం షెడ్డ్ నిర్మాణంకు ఆర్థిక సహాయం అందజేసినందుకుగాను వాసవి కాలనీలో నీ ఆయన నివాసంలో ఉపేందర్ రెడ్డి నీ వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శివ శక్తి సేవ సమితి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా శివ స్వాములు మాలధారణ ధరించి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఉంటున్నారు. వారికి ఉండడానికి అనువైన సన్నిధానం లేదనే విషయం తెలుకున్న చిలుక ఉపేందర్ రెడ్డి శివ స్వాములకు సన్నిధానానికి షెడ్డు నిర్మాణం, ఫ్లోరింగ్ కూడా సిద్ధం చేసి వారికి పూజలు చేసుకొని, ఉండడానికి అనుకూలంగా చేయించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ కుమార్, వెంకటేష్, జగదీశ్, బాలకృఎష్ణ, కుమార స్వామి, మల్లేష్, సంజయ్, సైదులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా మిస్, మిసెస్ సౌత్ ఇండియా గ్రాండ్ ఫినాలే వేడుకలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్ :యువతులు, మహిళలు హొయలుపోతూ ర్యాంప్ వాక్ చేస్తూ సందడిచేశారు. వీనస్-స్టార్ లైట్ ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో మిస్, మిసెస్ సౌత్ ఇండియా గ్రాండ్ ఫినాలే వేడుకలు సోమాజీగూడలోని కత్రియాహోటల్లో ఆదివారం రాత్ర ఆద్యంతం రసవత్తరంగా జరిగాయి. యువతులతో పోటీగా మహిళలు విభిన్న డ్రస్సులతో వాక్ చేస్తూ కనువిందు చేశారు. ఈ వేడుకలకు నటుడు, మాజీ ఎంపీ మురళీమోహన్, వైఎస్ భారతిలు హాజరై వేడుకలను ప్రారంభించి పోటీల్లో పాల్గొన్న యువతులు, మహిళలను సత్కరించారు. ఒకేసారి మిస్, మిసెస్ పోటీలను సౌత్అండియా లెవెల్ లో ఏర్పాటుచేయడం మంచి పరిణామమని, వేడుకలను నాంది పలికిన నిర్వాహకులు స్టార్ట్ ఈవెంట్స్ అండ్ ఎంటర్టైన్మెంట్స్ ఎండీ జయంతి రామచంద్రన్, వీనస్ ఫిల్మ్ ఈవెంట్స్ ఎండీ జేజే కశ్యప్ లను అభినందించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా సీనియర్ జర్నలిస్ట్, సుమన్ టీవీ సీఈఓ జర్నలిస్ట్ ప్రభు, పలు అందాల పోటీల విజేతలు ఉషాప్రసాద్, ప్రియాంక సర్కార్, సోనిభట్, సుధాజైన్ లు వ్యవహరించారు. మిస్ సౌత్ ఇండియాగా సునీత, రన్నరప్ గా మహాలక్ష్మి, మిసెస్ సౌత్అండియాగా చరిత, రన్నరప్ త్రిష్మి



గెలిచారు. వారికి కిరీటాలను అందించి ఘనంగా సత్కరించారు. వేడుకల్లో ఏఆర్ఆర్ గ్రూప్, ఫార్టీసిక్స్ ఎకర్స్, ఏఆర్ఎం బ్యూటీ, ఈస్ట్రన్ సన్ ఇంజనీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పద్యనాటక ప్రదర్శన



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణరాష్ట్ర ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సౌజన్యం తో, ఎ. ఎ. టి. ఎమ్, కె. పి. హెచ్.బి. హైదరాబాద్ వార్షికోత్సవ వేడుక వైభవోపేతం గా 4.2.24, ఆదివారం, భారత్ వికాస్ పరిషత్, కుకట్పల్లి నందు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముందుగా శ్రీ కృఎష్ణ నృఎత్యాలయం, నాట్య గురువు జే.శ్రీ కృఎష్ణ శిష్య బృఎందంచే రామాయణ లోని ఘట్టాలు ప్రదర్శన, అనంతరం శ్రీ కృఎష్ణ రాయబారం పౌరాణిక పద్యానాటకం ప్రదర్శింపబడింది. శ్రీకృఎష్ణుని గా జి. కిషోర్ కుమార్, అర్జుననిగా జి. శ్రీనివాస్, దుర్యోధనునిగా ఎ. రాంజీ అద్భుత నటనను ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందారు.ఇతర ముఖ్యభూమికలను పేరుపొందిన కళాకారులు పోషించారు. ఈ నాటకానికి సంగీతం డా. నామా చంద్రబాబు నాయుడు అందించగా. ఆహార్యం. బి. పరమేశ్వర్ సమాకుర్చగా, రంగాలంకరణ, రంగోద్దీపన రఘు అందించారు.అధిక సంఖ్యలో ఆహుతులు హాజరై కార్యక్రమం జయప్రదం చేసారు

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు నా వంతు కృషి : శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్,: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అమర జ్యోతి అసోసియేషన్ వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం తన వంతు కృఎషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట కు చెందిన అంబేద్కర్ నగర్ కాలనీవాసులు సోమవారం శేరీ సతీష్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు.స్వర్గీయ సీఎల్పీ నేత పి జనార్దన్ రెడ్డి హయాంలో మా బస్తీలో పలు అభివృఎద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.కాంగ్రెస్ నాయకునిగా మీరు తిరిగి సేవలందిస్తారని ఆశిస్తూ మా అంబేద్కర్ అమర జ్యోతి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిలువెత్తన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, అమ్మవారి గుడికి సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు ఆలయం చుట్టూ గ్రిల్ ఫెన్సింగ్, రెండు కమాన్ లు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమర జ్యోతి అసోసియేషన్ కమిటీ సభ్యులు పి కృఎష్ణ, డాకయ్య, సాయి, కే నర్సింగరావు, జె సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా ఉదయ్ కిరణ్ కుమార్



నాచారం, మేజర్న్యూస్ : కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యద ర్శిగా ఉదయ్ కిరణ్ కుమార్ . కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజక వర్గం ఇంఛార్జీ పరమేశ్వర్రెడ్డి ఆదేశాల మేరకు మీర్పేట్- హెచ్బీ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా రాయిని ఉదయ్ కిరణ్ కుమార్ను ఎన్నుకొవడం జరిగింది. రాయిని ఉదయ్ కిరణ్ కుమార్కి నియామక పత్రం అందజేసిన డివిజన్ అధ్యక్షులు పోలెపాక అంజయ్య, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్రెడ్డి. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ కుమార్ మాట్లాడుతు డివిజన్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు.

# షబ్బీర్ అలీకి శుభాకాంక్షలు తెలిపిన చున్నూ పాషా

కూకట్ పల్లి మేజర్ న్యూస్,: తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనార్టీ అఫ్ఫైర్స్ సలహాదారులు షబ్బీర్ అలీని మూసా పేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ మాజీ అధ్యక్షుడు చున్ను పాషా ఆధ్వర్యంలో పలువురు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. షబ్బీర్ అలీ నివాసంలో కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీల సమస్యలు పరిష్కరించాలని చున్ను పాషా ఆయన దృఎష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ నహిం, అస్లం, సోఫీ, ఖాజా, జాకీర్, ఇర్ఫాన్, టీంకు, చైతన్ తదితరులు పాల్గొన్నారు.



# మానవ మేధపై కృతిమ మేధ అంశంపై విజెఐఎంలో సదస్సు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆధునిక సాంకేతిక యుగంలో మానవ మేధ పై కృాఎతిమ మేధ పై చెయ్యి సాధిస్తోందా అనే అంశంపై విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లో ఇండియన్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ హైదరాబాద్ రౌఖ వారి సహకారంతో సోమవారం సదస్సు నిర్వహించారు. ఈ అంశం ఐఎస్టిడి చైర్మన్ డాక్టర్ ఎస్ ఆనంద రెడ్డి మాట్లాడుతూ మానవ వనరుల రంగంలో చోటు చేసుకున్న అనేక అంశాలను విద్యార్థులు పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. కృాఎతిమ మేధ అభివృాఎద్ధి వల్ల సమాజంలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయని, దాని ప్రభావం మానవ మేధ పైన కూడా పడుతుందని తెలిపారు. కానీ మానవ మేధను ఉపయోగించకుండా సాంకేతికంగా అభివృాఎద్ధి సాధించడం అసాధ్యమని అన్నారు. అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సిగ్నటిక్ టెక్నాలజీకి చెందిన శిరీష కొమ్మిరెడ్డి మాట్లాడుతూ సరైన ప్రణాళికతో విద్యార్థులు తాము నిర్దేశించుకున్న మార్గంలో పట్టుదలతో శ్రమిస్తే అనుకున్నది సాధించగలరని తెలిపారు. 360 డిగ్రీస్ లర్నింగ్ సొల్యూషన్స్ సీఈవో అజసే హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఇతరులకు ఉద్యోగాలు ఇచ్చే దిశగా ఎదగాలన్నారు. గ్లోచెమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన హరి శంకర్, చీఫ్ ఫంక్షన్ ఆఫీసర్, జోదాస్ ఎక్సపోయిమ్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన ఆనంద్ విజయ్ లు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యమంలో ప్రొఫెసర్ కృాఎష్ణమోహన్, విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా ఆసుపత్రికి అత్యవసర వైద్య పరికరాలను అందజేసిన స్ట్రీట్ కాస్ ఫ్రాన్సిస్ సంస్థ



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఉస్మానియా ఆసుపత్రికి స్ట్రీట్ కాస్ ఫ్రాన్సిస్ అనే స్వచ్ఛంధ సంస్థ రోగులకు మరింత వైద్య సేవలు అందించేందుకు కావల్సిన అత్యవసర వైద్య పరికారాలను అందజేసి మానవత్వాన్ని చాటుకుంది. సోమవారం ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.బి. నాగేందర్ ఛాంబర్లో ఈ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి బృందంకల్సి సుమారు ఆభయ హస్తం అందించి,తమ దాన గుణాన్ని నిరూపించుకుంది. లక్షన్నర వ్యయంగా కాగల 10 స్ట్రేచర్లు,10 వీల్ చైర్లు,6 నెబూలైజర్లను అందజేసింది. అనంతరం డా. బి. నాగేందర్ మాట్లాడుతూ ఉస్మానియా ఆసుపత్రిపట్ల ఇప్పటికే ఎన్నో స్వచ్ఛంధ సంస్థలు ముందుకువచ్చి, మానవతాధృక్పథంతో స్పందించి, రోగుల సహాయార్థం వారికి కావల్సిన వైద్య పరికరాలతో ఇతరత్రా పరికరాలు,సామాగ్రిని అందజేసి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఉస్మానియా ఆసుపత్రికి ఆపన్న హస్తం అందజేస్తున్న స్వచ్ఛంధ సంస్థలందరికి ఆసుపత్రి తరపున పేరు,పేరున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డా. బి. నాగేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్. అడ్మిన్ ఆర్.ఎం.ఓ. డా. శేషాద్రితోపాటు ఇతర ఆర్.ఎం.ఓ.లు,వైద్య సిబ్బంది,స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# హెచ్ఎంఏ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ మహారాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ కోల్డ్ స్టోరేజీతో ఒప్పందం

జసోమాజిగూడ/మేజర్ న్యూస్:3 హ్యాండిల్ ఫుడ్స్ మరియు అగ్రో ప్రొడక్ట్స్లో అగ్రగామిగా ఉన్న హెచ్ఎంఏ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్, మహారాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ కోల్డ్ స్టోరేజీతో ఒక భాగస్వామ్య సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. హలాల్ ఎముకలు లేని గేదె మాంసం ఆహార గ్రేడ్ పాలిథిన్ సంచుల్లో ప్యాక్ చేయబడింది.ఇంతకుముందు, కంపెనీ 1:10 నిష్పత్తిలో స్టాక్ స్ప్లిట్ను అమలు చేసింది, అంటే రూ. ముఖ విలువ కలిగిన ప్రతి ఈక్విటీ షేర్ యొక్క సబ్-డివిజన్/స్ప్లిట్. 10/- ఒక్కొక్కటి, రూ ముఖ విలువ కలిగిన పది ఈక్విటీ షేర్లలోకి పూర్తిగా చెల్లించబడింది. 1/- ప్రతి ఒక్కటి పూర్తిగా చెల్లించబడింది. చెప్పబడిన విభజన యొక్క రికార్డ్ తేదీ డిసెంబర్ 29, 2023.224 కోసం, కంపెనీ ఆదాయం రూ. 11,847 రూ. 566.44 , రూ. 530.95 , మరియు రూ. 381.68 మి. కంపెనీ ఆదాయం రూ. 21,455 , రూ. 1178.59 ,రూ. 1101.66 , మరియు రూ. 808.88 . ఆహార వాణిజ్య సంస్థగా పనిచేస్తుంది. ఘనీభవించిన తాజా గేదె మాంసం, తయారుచేసిన మరియు ఘనీభవించిన సహజ ఉత్పత్తులు, పండ్లు, కూరగాయలు మరియు తృాఎణధాన్యాలతో సహా నిర్వహించబడే ఆహారం మరియు వ్యవసాయ ఉత్పత్తులను కంపెనీ అందిస్తుంది. ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు సేవలు అందిస్తోంది. కంపెనీ రోజుకు 1472 మెట్రిక్ఉ టన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. కంపెనీ యొక్క స్టేట్-ఆఫ్-మాన్యుఫ్యాక్చరింగ్ సదుపాయం ఆగ్రా, ఉన్నావ్, పంజాబ్, అలీగఢ్, మేవాట్ప్రభానీలోని 6 నగరాల్లో విస్తరించి ఉంది. ఇది పూర్తి ఆటోమేషన్తో తయారీ మరియు రిటైలింగ్ కోసం పూర్తిగా సమీకృాఎత మౌలిక సదుపాయాలను కలిగి ఉంది. కంపెనీ వ్యూహాత్మకంగా తక్కువ మార్జిన్ దేశాలకు అమ్మకాలను తగ్గించి, క్రమంగా అధిక మార్జిన్ మార్కెట్ల వైపు మళ్లుతోంది.

# ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని ప్రజలనుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టరు వివిధ శాఖల జిల్లా అధికారులు,మండలాల తహసిల్దార్లనుద్దేశించి మాట్లాడుతూ తమ పరిధిలోకి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని,వీటిలో ఏమాత్రం జాప్యం చేయవద్దని ఆయన ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 66 ఆర్జీలు వచ్చాయని,వాటిలో 24 గృహ నిర్మాణంకు,44 ఇతర శాఖలకు సంబంధించినవి వచ్చినట్లు కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు ఎన్.మధుసూదన్,జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి,ఆర్డీవోలు ఎం. సూర్యప్రకాష్, రవికుమార్తోపాటు జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియేట్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఇంటర్మీడియేట్ పరీక్షలను ప్రశాంతంగా ,సజావుగా నిర్వహించేందుకు అన్ని శాకల అధికారులు సమన్వయంతో పనిచేయాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టరు ఎన్. మధుసూదన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియేట్ పరీఓల నిర్వహణ ఏర్పాట్లపై సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖాధికారి,వైద్య,పోలీస్, జల మండలి,విద్యుత్, ఆర్టీసి,పోస్టల్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మధుసూదన్ మాట్లాడుతూ ఫిబ్రవరి,28వ తేదినుంచి మార్చి,19వ తేది వరకు జరిగే ఇంటర్మీడియేట్ పరీక్షలు జిల్లాలో మొత్తం 242 కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో సుమారు 1లక్ష74వేల 368 మంది విద్యార్థులు ఇంటర్మీడియేట్ పరీక్షకు హాజరు అవుతున్నారని,ఈ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటలనుంచి మధ్యాహ్నం 12.00 గంటలవరకు నిర్వహించబడుతుందన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను ఉదయం 8.30 గంటలకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతున్నందువల్ల,విద్యార్థులుకూడా 8.30 గంటలకే చేరుకోవాలన్నారు. విద్యార్థులందరు పరీక్ష కేంద్రానికూ ఏలాంటి క్యాలిక్యులేటర్లు,సెల్ఫోన్లు,పెన్ డ్రైవ్లు,ఎలక్ట్రానిక్ వాచీలు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ షాపులను మూసివేసి,144 సెక్షన్ను విధించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటిని ఆదేశించారు. పరీక్ష సమయంలో విద్యుత్కు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీటిని అందుబాటులో ఉండేలా చూడాలని జల మండలి అధికారులను సూచించారు. పోలీస్,రెవెన్యూ,ఆర్టీసి,పోస్టల్,విద్యుత్,జలమండలి,వైద్య,విద్యా శాఖలు తమ వంతు పూర్తి సహకారాన్ని అందించాలన్నారు. ఈ సమావేశంలో డి.సి.పి. బాబూరావు, జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖాధికారి వడ్డెన్న, జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటితోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఓకే ప్లే ఇండియా లిమిటెడ్ బోర్డ్ 1:10 స్టాక్ స్ప్లిట్ను ఆమోదించింది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్లాస్టిక్ మౌల్డెడ్ ఫర్నిచర్, అవుట్డోర్ ప్లే ఎక్విప్మెంట్, పాయింట్ ఆఫ్ పర్చేజ్ ఉత్పత్తులు, ఆటోమోటివ్ కాంపోనెంట్స్ మరియు ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తిలో నిమగ్నమై ఉన్న ప్రముఖ ప్లేయర్ ఓకే ప్లే ఇండియా లిమిటెడ్ తన బోర్డు ఉప-విభజన/విభజనను ఆమోదించినట్లు ప్రకటించింది. కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లు 1:10 నిష్పత్తిలో, అనగా రూ. నామమాత్ర/ముఖ విలువలో ప్రతి 1 ఈక్విటీ షేర్ యొక్క విభజన. రూ. నామమాత్రం/ముఖ విలువ కలిగిన 10 ఈక్విటీ షేర్లలోకి ఒక్కొక్కటి 10. 1ప్రతి, వాటాదారుల ఆమోదానికి లోబడి మరియు అవసరం కావచ్చు.ఇంతకుముందు, కంపెనీ ఇటీవలే తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా జర్మనీలోని గ్రూప్ అనుబంధ సంస్థ ఫిల్టర్ ప్రైవేట్ లిమిటెడ్ తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. దాని విప్లవాత్మక కొత్త ఉత్పత్తిని ప్రోత్సహించడానికి, పంపిణీ చేయడానికి, సరఫరా చేయడానికి, ఇన్స్టాల్ చేయడానికి మరియు సేవ చేయడానికి దాని ఏకైక మరియు ప్రత్యేకమైన పంపిణీదారుగా- . ప్యూర్ ఎయిర్. డస్ట్ పార్టికల్ ఫిల్టర్ రూఫ్ బాక్స్- ప్రాణాపాయకరమైన, ప్రమాదకరమైన వాయు కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి రూపొందించబడింది. అనేది 4.8 బిలియన్ యూరోల జర్మన్ 80కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది మరియు గత 18 సంవత్సరాల నుండి భారతదేశంలో ఉంది. వారి అధునాతన వడపోత పద్ధతులు మరియు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, పరిసర గాలి నుండి పి.ఎం 2.5 మరియు పి.ఎం. 10తో సహా ప్రమాదకర సూక్ష్మ ధూళి కణాలను సమర్ధవంతంగా సంగ్రహించడం ద్వారా చక్కటి ధూళి కాలుష్యాన్ని ఎదుర్కోవడంలో నమ్మదగిన మరియు శక్తివంతమైన ఉత్పత్తిని అభివృాఎద్ధి చేసింది. అదే విజయవంతంగా ఉత్పత్తి చేయబడింది మరియు పరీక్షించబడింది. ఉత్పత్తి వాహనాలపై అలాగే నిశ్చల ప్రదేశాలపై అమర్చబడేలా రూపొందించబడింది.ఒప్పందంపై వ్యాఖ్యానిస్తూ, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రాజన్ హండా ఇలా అన్నారు: వాయు వడపోత పరిష్కారాల రంగంలో ప్రముఖ గ్లోబల్ లీడర్ మరియు గుర్తింపు పొందిన అథారిటీ అయిన తో మా ఏర్పాటును ప్రకటించినందుకు మేము చాలా సంతోషిస్తున్నాము. ఈ ఒప్పందం భారతదేశంలో వాయు కాలుష్యాన్ని పరిష్కరించడానికి ఒక పరివర్తన నివారణగా ఉండగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నందున కంపెనీకి మాత్రమే కాకుండా దేశానికి కూడా ముఖ్యమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది. వాయు కాలుష్యం ప్రజారోగ్యం మరియు పర్యావరణంపై గణనీయమైన హానికరమైన పరిణామాలను కలిగిస్తుంది. పర్టిక్యులేట్ మ్యాటర్ యొక్క చక్కగా నమోదు చేయబడిన ప్రతికూల ప్రభావాలు శ్వాసకోశ వ్యవస్థలు, హృాఎదయనాళ ఆరోగ్యం మరియు మొత్తం జీవన నాణ్యతపై హానికరమైన ప్రభావాలను కలిగి ఉంటాయి. అంతేకాకుండా, ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ యొక్క ఎలివేటెడ్ స్థాయిలు యువత మరియు భవిష్యత్తు తరాలకు తీవ్రమైన ముప్పును కలిగిస్తాయి, తక్షణ మరియు వ్యూహాత్మక ప్రతిస్పందన అవసరం. అదనంగా, డాల్బర్గ్ అడ్వైజర్స్, బ్లూ స్కై అనలిటిక్స్ మరియు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ప్రచురించిన నివేదిక ప్రకారం, భారతీయ వ్యాపారాలు రూ. వాయు కాలుష్య ప్రభావాలను అరికట్టడానికి ప్రభుత్వం నిర్మాణ మరియు తయారీ కార్యకలాపాలపై ఆంక్షలు విధించడం వల్ల ఏటా 7 లక్షల కోట్లు.

# మాది రైతు సంక్షేమం ప్రభుత్వం

– జక్కాపూర్ బతుకమ్మ చెరువులో జల హారతి

– యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల రాజు వీర్



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: గత ప్రభుత్వ హయాంలో రైతులకు మేలు జరగలేదని, రైతుల క్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ముందుకు సాగుతుందని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల రాజు వీర్, జిల్లా నాయకులు చొప్పదండి చంద్రశేఖర్, మార్క సతీష్ లు అన్నారు. సోమవారం నారాయణరావుపేట మండల పరిధిలోని జక్కాపూర్ గ్రామంలోని బతుకమ్మ చెరువులోకి ప్రభుత్వం గోదావరి జలాలను విడుదల చేసిన సందర్భంగా గంగమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతిని ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగనాయక సాగర్ ఎడమ కాలువ నుండి దాదాపు 70 ఎకరాలకు నీళ్లు ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. అదేవిధంగా ఈ ఎడమ కాలువ నుండి చిన్నకోడూరు, నారాయణరావుపేట, సిరిసిల్లలోని తంగళ్ళపల్లి మండలాల రైతుల వ్యవసాయానికి నీళ్లు అందుతాయని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో కేవలం పెద్ద కాలువలు మాత్రమే నిర్మించారని అవి కూడా అక్కడక్కడ పూర్తిగా నిర్మాణం అవలేదని దీని వలన చెరువులకు, కుంటలకు, చెక్ డ్యాములకు నీళ్లు వెళ్ళటానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి నెలకొన్నది అన్నారు. రంగనాయక సాగర్ ఎడమ కాలువ ద్వారా నారాయణరావుపేట మండలంలోని కొన్ని గ్రామాలకు, తంగళ్ళపల్లి మండలంలోని కొన్ని గ్రామాలకు నీళ్లు వెళ్తున్నాయని అక్కడక్కడ కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ వాటన్నింటినీ త్వరలోనే అధిగమించి ప్రతి చెరువును నింపడానికి కృషి చేస్తామన్నారు. ప్రధానంగా శనిగకుంట మదిర గ్రామానికి గత ప్రభుత్వంలో ఎలాంటి కాలువను నిర్మించకపోవడం వలన అక్కడి రైతులకు సరిపడా నీళ్లు అందివ్వడంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. త్వరలోనే నీటిపారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి కాలువల నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. అదే విధంగా రైతులెవ్వరు కూడా నీళ్ల విషయంలో గందరగోళానికి గురి కావద్దని ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకు వస్తే మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను సాల్వ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లె శ్రీనివాస్, బుచ్చెల్లి రవి, ఎల్లం, మండల నాయకులు రాగుల అశోక్, పల్లె పరుశరాములు, గ్రామశాఖ అధ్యక్షులు బోయిని బాలయ్య, ఉపాధ్యక్షులు మాట్ల రాజు, దేవయ్య, పల్లె ప్రశాంత్, హరికృష్ణ, దాసరి కాంతయ్య, జక్కుల కనకయ్య, పనుగట్ల ఆంజనేయులు, కంకణాల రమేష్, విట్టల్, ఎండి హైమద్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

బస్వాపూర్ చౌరస్తా మోడల్ స్కూల్ కాలేజీ విద్యార్థుల ధర్నా

స్కూల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం సమస్యలు తెలిపే విద్యార్థులను బెదిరిస్తున్నట్టు ఆరోపణలు



మేజర్ న్యూస్ పుల్కల్; పుల్కల్ మండలంలోని బస్వాపూర్ మాడల్ స్కూల్ లోని సమస్యలను పట్టించుకోకుండా ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థులు స్కూల్ ముందు సోమవారం అందోళన చేపట్టారు. విద్యార్థులకు మద్దతుగా ఎబీవీపీ నాయకులు అందోళనలో పాల్గొన్నారు. విద్యార్థులు క్లాస్‌లకు వెళ్లకుండా రెండు గంటల పాటు సమస్యలను పట్టించుకోని ప్రిన్సిపాల్ జ్యోతి హేప్సిబాను సస్పెండ్ చేయాలని స్కూల్ గేట్ ముందు దర్నా చేశారు. కనిస మౌలిక వసతులైన త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ జ్యోతి హేప్సిబా విద్యార్థులతో మాట్లాడి పదిహేను రోజుల్లోగా అన్ని సమస్యలు పరిస్కరిస్తానని హామీ ఇవ్వడంతో విద్యార్థులు క్లాసుల్లోకి వెళ్లరు. క్లాసులకు వెళ్లిన విద్యార్థులను పర్విన టీచర్ ఎందుకు ప్లకార్డులు పట్టుకుని ఆందోళన నిర్వహించారని ఓ విద్యార్థిని చెంపదెబ్బ కొట్టారు. దీంతో ఎబీవీపీ నాయకులు ప్రిన్సిపాల్ వద్ద ఆందోళనకు దిగారు. ప్రిన్సిపాల్ క్షమాపణ చెప్పడంతో అందోళన సద్దుమణిగింది ఎన్ని సార్లు ఎన్ని సంఘటనలు జరిగినా పై అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని సుభాష్ చందర్ తెలిపారు. ఈ విషయంలో జిల్లా మొత్తం పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రముఖ సుభాష్ చందర్, ఏబీవీపీ నాయకులు కుమ్మరి రాజు, పెద్ద గొల్ల దత్తు, వెంకట్రాంరెడ్డి, సాయి చరణ్ రెడ్డి, నరేష్ కుమార్, జీవన్ తదితరులు ఉన్నారు.



# పోలీసులను గౌరవించండి భయపడకండి

– బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

– అల్లాదుర్గం సర్కిల్ సీఐ రేణుక





రేగోడు సూర్య -మేజర్ న్యూస్: పోలీసులను గౌరవించండి భయపడకండి అని అల్లాదుర్గం సర్కిల్ సీఐ రేణుక అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన రేగోడు లో సోమవారం పోలీసు సిబ్బందితో కలిసి సిఐ బైక్ ర్యాలీ తీశారు. ఆటో డ్రైవర్లకు, ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిమితికి మించిన ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకోవద్దని, వాహనాలకు సంబంధించి తగు ధ్రువపత్రాలు ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రేగోడు పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలు, గుట్కాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని అన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎవరైనా సమాచారం ఇస్తే వారి పేర్లను గొప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజలు ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజయ్య ,ఏఎస్ఐ మల్లయ్య, పోలీస్ సిబ్బంది,ఆటో డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడితేనే బంగారు భవిష్యత్తు




పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : విద్యార్థులు కష్టపడితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని పేట ఎస్ఐ.బాలరాజు అన్నారు. సోమవారం పెద్దశంకరంపేట లోని మోడల్స్కూల్ ఎస్సెస్సీ, ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకోవాలని, పరీక్షలంటే భయపడవద్దన్నారు. అనంతరం విద్యార్థులు ఎ నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విఠల్నాయక్, ఉపాధ్యాయులు సుయోధర్రావు, భారతి, ఆనంద్, రాజేష్, సంధ్య, సాయిలు, మురళి, యోగిత తదితరులున్నారు.

# రాష్ట్రస్థాయి ప్రేరణ వైజ్ఞానిక పోటీలకు ఎంపికైన రాఘవాపూర్ విద్యార్థి



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: రాష్ట్రస్థాయి ప్రేరణ వైజ్ఞానిక పోటీలకు రాఘవాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజు భార్గవి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ తమ పాఠశాల లో టెన్త్ క్లాస్ చదివే బాలాజీ చారి అనే విద్యార్థి ఆన్ లైన్ లో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రేరణ వైజ్ఞానిక పోటీల్లో కారులో బాలలు చిక్కినప్పుడు అప్రమత్తం చేసే వ్యవస్థ విభాగంలో అద్భుత ప్రతిభ ఘనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కాగా ఆ స్టూడెంట్ ను గైడ్ టీచర్ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి, వెంకట్ రెడ్డి, రాజేందర్, శశి కుమార్, దీవనమ్మ, రమేష్, మాధవి అమరేంద్ర ప్రసాద్, వెంకటస్వామి, శోభ రాణి, రేణుక పోచయ్య తదితరులు అభినందించారు.